# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-5 19, డిసెంబరు, 2014

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను ప్రొత్సహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో నిర్వహించే డిక్కి ఇండస్ట్రియల్ అండ్ ట్రేడ్ ఎక్స్‌పో బ్రోచర్‌ను ముఖ్యమంత్రి శుక్రవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిక్కి జాతీయ అధ్యక్షుడు మిలింద్ కాంబ్లే, సౌత్ ఇండియా కోఆర్డినేటర్ రవి కుమార్, తెలంగాణ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాహుల్ కిరణ్ తదితరులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఇండస్ట్రియల్ పాలసీలో పలు అంశాలు పొందుపరిచిన విషయాన్ని ముఖ్యమంత్రి వారికి వివరించారు. ఎస్సీ, ఎస్టీ ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వడానికి కూడా నిర్ణయించామని, హైదరాబాద్‌లోని నాస్‌డాక్‌లో మూడు నెలల పాటు వారికి శిక్షణనిచ్చి, కొంత పెట్టుబడి కూడా సమకూరుస్తామని వెల్లడించారు. కొన్ని పనులను వారికి రిజర్వు చేసి పెడతామన్నారు. వారిని మంచి కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టిలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం పాధాన్యత కార్యక్రమంగా పెట్టుకున్నదని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్మించే ఫిల్మ్ సిటి, స్పోర్ట్స్ సిటి, ఇండస్ట్రియల్ కారిడార్లు తదితర పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలు పెట్టే అవకాశం కూడా ఎస్సీ, ఎస్టీలకు అందిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ, పరిశ్రమల కార్యదర్శి ప్రదీప్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం